www.aksharadarbar.com

బుధవారం 17, ఏప్రిల్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :65 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

19న మానుకోటకు సీఎం రేవంత్‌రెడ్డి

24న మడికొండకు ...

04

సరిహద్దుల్లో ఉద్రిక్తత

- అబూజ్ మడ్ భారీ ఎన్ కౌంటర్ తో అలర్ట్
- పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తం
- శంకర్ రావు మృతిని నిర్ధారించని పోలీసులు
- అబూజ్ మడ్ లోకి భద్రత బలగాలు అడుగుపెట్టడం ఇదే తొలిసారి
- సేఫ్ జోన్ ల్లో వరస ఘటనలు

04

అబూజ్ మడ్ లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ తో పోలీసులు అలర్ట్ అయ్యారు. రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పెంచారు. మావోయిస్టు పార్టీ టార్గెట్లను అప్రమత్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ మరింత విస్తృతం చేశారు. దీంతో సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొంది. మంగళవారం ఛత్తీస్ గడ్ లోని అబూజ్ మడ్ లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో 29 మంది మావోయిస్టులు అసువులు బాసిన విషయం తెలిసిందే. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

నేటి నుంచి నామినేషన్లు

- విడుదల కానున్న నోటిఫికేషన్
- 25 వరకు నామినేషన్ల స్వీకరణ.. 26న పరిశీలన
- నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు 29
- వరంగల్, మహబూబాబాద్ కలెక్టరేట్లలో నామినేషన్ల ప్రక్రియ
- ఆర్వోలుగా కలెక్టర్లు ప్రావీణ్య, అద్వైత్ కుమార్
- సర్వం సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు
- ట్రయల్ నామినేషన్ల ప్రక్రియ నిర్వహణ

02

తెలంగాణలో లోకసభ ఎన్నికల కోసం గురువారం నోటిఫికేషన్ విడుదల కానుంది. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్డ్ ప్రకారం తెలంగాణలోని 17 లోకసభ, సికింద్రాబాద్ కంటోన్మెట్ శాసనసభ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ రాష్ట్ర ఎన్నికల అధికారులు విడుదల చేయనున్నారు. ఈనెల 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుంది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా ప్రచారానికి బుధవారం సాయంత్రం తెరపడింది. రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అన్ని జిల్లాలో కలెక్టర్లు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ లోకసభ స్థానాలకు ఎన్నికల జరగనున్నాయి. ఇప్పటికే ఓటరు జాబితాను సిద్ధం చేశారు. ఈనెల 25న తాజాగా అనుబంధ ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. –అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కల్యాణం.. కమణీయం

- వైభవంగా సీతారాముల కల్యాణం
- భద్రాచలం రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎస్
- అయోధ్యలో రాముడిని తాకిన సూర్యకిరణాలు
- కనులారా వీక్షించి పులకించిన భక్తజనం

– లోపలి పేజీల్లో..